RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 274 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

శుక్రవారం 7 జూన్ 2024

# ఏపీకి ప్రత్యేక హెూదా

## ప్రకటించాలని కోరుతున్న చంద్రబాబు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06: కేంద్రం లోఏపీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అటు ఢిల్లీలో మోదీ..ఇటు ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరనున్నాయి. కేంద్రంలో మూడో సారి మోదీ అధికారం చేపడుతున్నా..నెంబర్ గేమ్ ఆసక్తి కరంగా మారుతోంది. చంద్రబాబు, నితీశ్ ఇప్పుడు ఎన్డీఏలో కీలకంగా మారారు. ఈ సమయాన్ని ఏపీ డిమాండ్ల సాధన కోసం చంద్రబాబు సద్వినియోగం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నారు. మోదీ అంగీకరిస్తారా...వరాలు ప్రకటిస్తారా.. కేంద్రంలో, ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పాటు కానున్నాయి. కేంద్రంలో ఈ నెల 9న మూడో సారి ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నెల 12న ఏపీలో



చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరనుంది. మోదీ ప్రమాణ స్వీకారానికి చంద్రబాబు హాజరవుతున్నారు. తన ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా ప్రధాని మోదీతో సహ ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలను ఆహ్వానించారు. ఇక..కేంద్ర మంత్రివర్గంలో ఈ సారి టీడీపీ నుంచి ప్రాతినిధ్యం దక్కనుంది. ఇప్పటికే తమ పార్టీ నుంచి కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనే వారి సంఖ్య..పేర్లు..శాఖల గురించి ఎన్డీఏ ముఖ్యులతో చంద్రబాబు మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏపీ నుంచి తెలుగు దేశం నుంచి ఇద్దరు లేదా ముగ్గురికి అవకాశం ఉందని చెబుతున్నారు. జనసేనకు ప్రాతినిధ్యం దక్కితే టీడీపీకి రెండు బెర్తులకు పరిమితం కానుంది. బీజేపీ నుంచి పురందేశ్వరికి కేంద్ర మంత్రి పదవి ఖాయమని భావిస్తున్నారు. ఏపీ నుంచి 21 మంది ఎన్డీఏ ఎంపీలు ఉండటంతో కీలక శాఖలు కేటాయిస్తారని చెబుతున్నారు. ఏపీలో పురందేశ్వరితో పాటుగా టీడీపీ నుంచి ఒకరికి కేంద్ర మంత్రి హెూదా.. మరో ఇద్దరికి సహాయ మంత్రుల హెూదా దక్కుతుందని అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. దీని పైన ఈ నెల 7న చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది.

మిగతా 2లో

# టిడిపిపై జగన్

## సంచలన ట్వీట్..!

ంధ్ర ప్రగతి తాడేపల్లి జూన్ 06: ఏపీలో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఏపీ అధికారం మరోసారి చంద్రబాబుకు దక్కిన సంగతి తెలిసిందే. మరో రెండు మూడు రోజుల్లో ఏపీ కొత్త సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.అయితే టీడీపీ గెలిచిన తర్వాత వైఎస్ జగన్ నేడు సంచలన ట్వీట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొందని..వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు అవ్వకముందే టీడీపీ మూకలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకే లాంటి ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని జగన్



ఆరోపించారు. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసులు వ్యవస్థను నిస్తేజంగా మార్చుతున్నారని మండిపడ్డారు. ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు [illegible] దెబ్బతిన్నాయని వైఎస్ జగన్ ట్వీట్లో పేర్కొన్నారు.ఏపీ గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని ప్రజలకు ప్రాణాలకు ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలంటూ విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు వైఎస్ జగన్. టీడీపీ దాడులకు కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటామన్నారు జగన్.



## వైసీపీ ఓటమి.. ఏ ఏ. జి పొన్నవోలు రాజీనామా.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06: రాష్ట్రంలోవైసీపీ ఘోరంగా ఓటమి చెందడంతో రాష్ట్ర అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి తన రాజీనామా లేఖను సీఎస్ జవహర్ రెడ్డికి అందించారు. ఆయనతో పాటు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి, అదనపు పీపీ దుష్యంత్ రెడ్డి రాజీనామాలు సమర్పించారు. ప్రస్తుతం వెకేషన్ కోర్టు నడుస్తుండటంతో ఏజీపీలు, ఏపీపీలు కొద్దిరోజుల తర్వాత రాజీనామా చేసే ఛాన్సుంది.

## ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గా కే.విజయానంద్. !

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ లలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పదవీకాలం జూన్ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త సీఎస్ గా విజయానంద్ నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె.విజయానంద్ గత ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి పదవిని కొన్ని రోజులు పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు. బీసీ



(యాదవ) సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ గా, ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగా పనిచేశారు.రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటి మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శి( ప్రిన్సిపల్ సెక్రెటరీ)గా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.



## ఈనెల 8న దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం.!

ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 06: దేశ ప్రధానిగా మోడీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నెల 8న సాయంత్రం 8 గంటలకు జరుగనున్న ఈ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహిం చేందుకు ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతు న్నాయి. మోడీ ప్రమాణ స్వీకారానికి వివిధ దేశాలకు చెందిన తరలిరానున్నారు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే హాజరు కానున్నారు. ప్రమాణ స్వీకా రానికి హాజ రుకావాల్సిందిగా రణిల్ విక్రమసింఘేను ప్రధాని మోడీ ఆహ్వానించారని ఆ దేశ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. వీరితోపాటు భూటాన్, నేపా ల్, మారిషస్ దేశాధినేతలను కూడా ప్రధాని మోదీ ఆహ్వా నించనున్నట్లు తెలుస్తు న్నది.

## అన్నయ్యకు కీలక పదవి ఇవ్వనున్న పవన్..!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో జనసేన గెలుపొందింది. అయితే పార్టీ వ్యవహారాల్లో యాక్టివ్గా వ్యవహరించే కొణిదెల నాగబాబుకు జనసేనాని పవన్ కల్యాణ్ టికెట్ కేటాయించలేదు. దీంతో నాగబాబుకు నామినేటెడ్ పదవి ఇచ్చి సంతృప్తి పరిచే ఆలోచనలో పవన్ ఉన్నారని వార్తలు వస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించనున్న పవన్.. నాగబాబుకు టీటీడీ చైర్మన్ పదవిని కట్టబెట్టనున్నారని సమాచారం.




## ఎమ్మెల్యే నారా లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ చేశారా.? అంటే అవుననే అనాలి.!

-రెడ్ బుక్ లో ఏముంది.?

2లో

## సెలవు పై వెళ్లిన సిఎస్ జవహర్ రెడ్డి..!



## తాడేపల్లిలో సీఐడీ సిట్ ఆఫీస్ సీజ్.!

ఆంధ్ర ప్రగతిఅమరావతి జూన్ 06: స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో గతంలో చంద్రబాబును అరెస్టు చేసి ఇక్కడే విచారించిన సీఐడీ పోలీసులు .ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే చంద్రబాబు ఫ్యామిలీకి చెందిన హెరిటేజ్ కంపెనీ డాక్యుమెంట్లు దగ్ధం చేసిన సిట్ పోలీసులు .చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించేందుకే తప్పుడు డాక్యుమెంట్లను సిద్ధం చేశారని టీడీపీ నేతల ఆరోపణ .సిట్ ఆఫీస్ సమీపంలో హెరిటేజ్ డాక్యుమెంట్లు దగ్ధం చేయడం పై అప్పట్లో గవర్నర్ నజీర్‌కు టీడీపీ నేతల ఫిర్యాదు .ప్రభుత్వం మారుతున్న సమయంలో సిట్ ఆఫీస్‌ను సీజ్ చేయాలని ఆదేశాలు .ఇప్పటికే చీఫ్ సెక్రెటరీలు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు, ప్రిన్సిపల్ సెక్రెటరీలు,




సెక్రెటరీలు, విభాగాధిపతి ఆఫీస్‌లలో డాక్యుమెంట్లను భద్రపరచాలని గవర్నర్ ఆదేశం .గవర్నర్ ఆదేశాల్లో భాగంగానే తాడేపల్లి సీఐడీ సిట్ ఆఫీస్‌కు తాళాలు

# ఎమ్మెల్యే నారా లోకేష్ రెడ్ బుక్ ఓపెన్ చేశారా.?

## అంటే అవుననే అనాలి.!

### -రెడ్ బుక్ లో ఏముంది.?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06:
నంద్యాలలో ఆర్కే ఫంక్షన్ హాల్ నందు నారా చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసే సమయంలో అక్కడ ఉన్న పోలీస్ అధికారుల అందరి పేర్లు రెడ్ బుక్ లో ఉన్నట్లు సమాచారం.

రెడ్ బుక్ లో రాజకీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని వ్యక్తిగతంగా దూషించిన వారి పేర్లు, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారుల పేర్లు పేదల భూములను కబ్జా చేసిన వారి పేర్లు ఉన్నట్లు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతుంది.అధికారులకు, రాజకీయ నాయకులకు చలి జ్వరంతో పాటు వణుకు ప్రారంభమైంది.

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మొదలైనప్పటి నుంచి ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా వినిపించిన మాట రెడ్ బుక్.ఆసమయంలో దీనిని గురించి ఎవరు పెద్దగా పట్టించుకోలేదు. ఆ సందర్భంలో కొంతమంది వైసీపీ నాయకులు రెడ్ బుక్ పై హేళన చేశారు. కానీ ఎన్నికల ఫలితాల తర్వాత వైసిపి నాయకులకు అధికారులకు వణుకు ప్రారంభమైంది. వైసిపి రాజకీయ నాయకులతో పాటు వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ నాయకుల మాటలు విని నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన అధికారులంతా ఇప్పుడు రెడ్ బుక్కు గురించి ఆలోచిస్తున్నారు. వారికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా మా పేర్లు ఉన్నాయా? ఎవరెవరు పేర్లు ఉన్నాయని రహస్యంగా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది అధికారులు చంద్రబాబు నాయుడు గారిని కలవడానికి పోయే సందర్భంలో ఉన్నతాధికారులకు నో ఎంట్రీ రెడ్ బుక్ ప్రధాన కీలక పాత్ర పోషిస్తుంది. కీలకమైన అధికారులందరూ కూడా తమ పేరు రెడ్ బుక్ లో ఉందా? లేదా? అనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంది.విజయవాడలో జరుగుతుంది. కొంతమంది నాయకులు అధికారులు అయితే తమకు పరిచయం ఉన్న టిడిపి కీలక నేతలను సంప్రదించి , రెడ్ బుక్ లో ఎవరెవరి పేర్లు ఉన్నాయని అడుగుతున్నట్లు సమాచారం. ఈ రెడ్ బుక్ లో రాజకీయ నాయకుల పేర్లు అధికారుల పేర్లు పేదల భూములను కబ్జా చేసిన వారి పేర్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడులు చేసిన వారి పేర్లు అందులో ఉన్నట్లు సమాచారం తదుపరి చర్యలను ప్రారంభించినట్లు తెలుస్తుంది.

# ఏపీకి ప్రత్యేక హెూదా

## ప్రకటించాలని కోరుతున్న చంద్రబాబు..!


*(మొదటి పేజి తరువాయి)*

ఇదే సమయంలో చంద్రబాబు ఏపీకి పెండింగ్ హామీల అమలు విషయంలోనూ సంప్రదింపులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఏపీకి ప్రత్యేక హెూదా అంశం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఏపీకి అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే..బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ నుంచే అదే రకమైన ప్రతిపాదన వస్తుందనే ఆలోచన ఉన్నట్లు సమాచారం. దీని పైన ఏం చేస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది. ఇక, పోలవం పునరావాసం తో పాటుగా సవరించిన అంచనాల ఆమోదం పైన చర్చ సాగుతోంది. దీని పైన మోదీ ప్రభుత్వం ఏర్పాటు తరువాత తొలి కేబినెట్ లో సానుకూల నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. దీని పైన చంద్రబాబు ప్రమాణ స్వీకారం సమయంలో కేంద్రం ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం.

# చంద్రబాబును అరెస్ట్ చేసిన

# కొల్లి అవుట్.. సిట్ కు సీల్..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06:
ఏపీలో కొత్త ప్రభుత్వ ఏర్పాటు వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జగన్ ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించిన అధికారుల పైన చర్యలు మొదలయ్యాయి. సచివాలయంలోని కీలక శాఖల్లో ముఖ్య సమాచారం బయటకు పోకుండా ఆదేశాలు జారీ అయ్యాయి. స్వయంగా గవర్నర్ నిఘా పెంచాలని ఆదేశాలు జారీ చేసారు. చంద్రబాబును అరెస్టు చేసిన సిట్ అధిపతి కొల్లి రఘురామి రెడ్డికి షాక్ ఇచ్చారు. డీజీపీ కీలక ఆదేశాలు జారీ చేసారు.సచివాలయం నుంచి ఒక్క కాగితం కూడా బయటకు పోవడానికి వీల్లేదని, ప్రధాన కార్యాలయాలపై నిఘా పెంచాలని గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆదేశించారు. ఆ వెంటనే జీఏడీ పొలిటికల్ సెక్రటరీ సురేశ్ కుమార్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు.. కార్యదర్శులకు దీనిపై




ఆదేశాలు జారీ చేశారు. చంద్రబాబును, టీడీపీ నేతలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా జగన్ సర్కారు ఏర్పాటు చేసిన 'సిట్' కార్యాలయానికి కూడా బుధవారం తాళం పడింది. అడిషనల్ కమాండెంట్ బెటాలియన్స్ ప్రకాశ్ నేతృత్వంలోని బృందం ఆధ్వర్యంలో సిట్ ఆఫీసు ప్రధాన ద్వారానికి సీల్ పడింది.స్కిల్ డెవల్పమెంట్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసిన 'సిట్' అధిపతి కొల్లి రఘురామి రెడ్డికి షాక్ ఇచ్చారు. ఆయన తక్షణమే పోస్టులన్నీ వదిలేసి హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్టు చేయాలని డీజీపీ గుప్తా మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన ఆయన మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేశారు. జగన్ హయాంలో ఏకకాలంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, సిట్ అధిపతిగా ఉన్న కొల్లి రఘురామి రెడ్డి పనిచేశారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో ఈ అధికారి వ్యవహార శైలి పైన పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.గత ప్రభుత్వంలో వివాదాస్పద భూ కేటాయింపులు, అక్రమ బదిలీలు, పదోన్నతులు, టెండర్ ప్రక్రియల్లో అవినీతి జరిగాయన్న ఆరోపణలున్నాయి. దానికి సంబంధించిన ఫైళ్లను కొత్త సర్కారు కొలువుతీరేలోపే మొత్తంగా ధ్వంసం చేసే అవకాశముండటంతో గవర్నర్ రంగంలోకి దిగారు. ఫైళ్లు మొత్తం భద్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సచివాలయం ఐదు బ్లాకుల్లోని వివిధ కార్యాలయాలు, అందులోని సామగ్రి వివరాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు. ఐటీ కమ్యూనికేషన్ విభాగంలో వారంరోజులుగా ఫైళ్ల కదలికల తీరును పరిశీలించినట్లు తెలిసింది. ఈ-ఆఫీస్ గది వద్ద పోలీసులను కాపలా ఉంచారు.

# సెలవు పై వెళ్లిన సిఎస్ జవహర్ రెడ్డి..!

ఆంధ్ర ప్రగతి అమరావతి, జూన్ 06:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్ రెడ్డి సెలవుపై వెళ్లారు. వ్యక్తిగత కారణాలతోనే ఆయన సెలవు పెట్టినట్లు తెలుస్తుంది.బుధవారం చంద్రబాబును సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో జూన్ 12న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీంతో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. మరోవైపు జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన పలువురు కీలక ఐఏఎస్ అధికారులు సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్ ఎస్ రావత్... అనారోగ్య కారణాలతో సెలవుపై వెళ్లారు. కొత్త సీఎస్‌ను సాయంత్రంలోపు నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఇక గత ప్రభుత్వంలో సీఎస్ జవహర్ రెడ్డి జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే విశాఖపట్నంలో జరిగిన భూ కుంభకోణంలో ఆయన కుమారుడు ప్రమేయం ఉన్నట్లు జనసేన పార్టీ నాయకుడు మూర్తి యాదవ్ ఘాటైన విమర్శలు చేశారు. ఆ విమర్శలకు సీఎస్ జవహరెడ్డి సైతం స్పందించారు. అనంతరం విశాఖ వేదికగా జరిగిన భూ కుంభకోణంపై సీఎస్ జవహర్ రెడ్డికి మూర్తి యాదవ్ పలు ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానం చెప్పాలంటూ సీఎస్ జవహరెడ్డికి సవాల్ విసిరారు.



ఇంకోవైపు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడితో భేటీ అనంతరం సీఎస్ జవహర్ రెడ్డికి సెలవుపై వెళ్లాలంటూ టీడీపీ నేతలు కోరినట్లు తెలుస్తుంది. అయితే తనకు సమయం కావాలని వారితో జవహర్ రెడ్డి పేర్కొన్నారని సమాచారం. ఆ క్రమంలో ఈ రోజు మధ్యాహ్నం జవహర్ రెడ్డి సెలవుపై వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తుంది.

ఇక ఎన్నికల సమయంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్లపై సీఎస్ వివాదాస్పద నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయంపై టీడీపీ అప్పట్లో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసేంది. అలాగే దీనిపై ఈసీ సైతం స్పందించి.. వద్దని స్పష్టం చేసింది. దాంతో ఈ అంశంపై హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్‌ను సీఎస్ జవహర్ రెడ్డి వేయించారనే ఆరోపణలు ఉన్నాయి.

ఇక అధికార వైసీపీకి రాజకీయ లబ్ధి కలిగించేందుకు సీఎస్ ప్రయత్నాలు చేస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. జనవరిలో బటన్ నొక్కిన పథకాలకు ఎన్నికల పోలింగ్‌కు రెండు రోజులు ముందు లబ్ధిదారుల ఖాతాలో నగదు వేయాలని జవహర్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం కూడా ఆయన సెలవుపై వెళ్లేందుకు కారణాల్లో ఒకటనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో నడుస్తుంది.

# జనం వచ్చారు.. ఓట్లే రాలేదు

## : వైసీపీ లో అంతర్మథనం.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06:
ఏపీలో జరిగిన ఎన్నికల్లో వైసీపీకి ఊహించని విధంగా హైఓల్టేజ్ షాక్ తగిలింది. తాజా ఎన్నికల్లో గెలిచినా.. ఓడినా.. భారీ మార్పులు అయితే.. ఉండబోవని ఆ పార్టీ నాయకులు లెక్కలు వేసుకున్నారు. గెలిస్తే.. 100-120 సీట్లు , ఓడితే% 55-70 మధ్య సీట్లు ఖాయమని చాలా మంది లెక్కలు రెడీ చేసుకున్నారు. కానీ, ప్రజలు ఇలా తీర్పు చెప్పలేదు. ఓడించారు. అది కూడా అలా ఇలా కాదు.. ఏకంగా.. 11 సీట్లతోనే సరిపుచ్చారు. గతంలో 151 సీట్లు ఇచ్చిన ప్రజలు మధ్యలో 5 తీసేసి 11కు పరిమితం చేశారు.




ఈ పరిణామంతో వైసీపీ అగ్రనేతల నుంచి క్షేత్రస్థాయి నాయకుల దాకా కూడా.. అందరూ భారీ షాక్‌లో మునిగిపోయారు. ఈ క్రమంలోనే అసలు ఎందుకిలా వైసీపీ ఖర్మ కాలిపోయిందనే చర్చలు, విశ్లేషణలు వస్తున్నాయి. ప్రధానంగా సిద్ధం సభల వ్యవహారంపై వైసీపీ నాయకులు చర్చ చేస్తున్నారు. ఎన్నికలకు మూడు మాసాల ముందు.. సీఎం జగన్ రాష్ట్రంలోని నాలుగు కీలక ప్రాంతాల్లో నాలుగు 'సిద్ధం' సభలను ఏర్పాటు చేశారు. ఉత్తరాంధ్ర నుంచి సీమ వరకు కూడా.. ఈ సభలు నిర్వహించారు.

విశాఖతో ప్రాంభమైన ఈ సభలు కర్నూలు వరకు సాగాయి. ఈ సభల్లో సీఎం జగన్ ఒక్కరే మాట్లాడేవారు. భారీ ఎత్తున ఏర్పాట్లు కూడా చేశారు. ఆయా సభలకు స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు అప్పట్లో కోట్ల రూపాయలు ఖర్చు చేసి మరీ ఏర్పాట్లు చేశారు. ఒక్కొక్క సభకు మిలియన్ మంది ప్రజలు హాజరయ్యేలా కూడా జాగ్రత్తలు తీసుకున్నారు. చివరి సభకు 15 లక్షల మందిని తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుని అది కూడా సాధించారు. ప్రజలను బస్సులు, ప్రైవేటు వాహనాల్లోనూ తరలించారు.

మొత్తంగా జనాలు కిక్కిరిసిపోయి.. సిద్ధం సభలు సక్సెస్ అయ్యాయి. అయితే.. అవన్నీ ఓట్లరూపంలో పడ్డాయా? అంటే పడలేదు. పడి ఉంటే.. 11 ఎమ్మెల్యే, 4 ఎంపీ స్థానాలకే వైసీపీ ఎందుకు పరిమితం అవుతుంది. పైగా కంచుకోటల వంటి సీమలోని నియోజకవర్గాల్లోనూ తుడిచి పెట్టుకుపోయింది. అంటే.. మొత్తంగా.. వైసీపీ నిర్వహించిన ద్ధం సభలకు వచ్చిన జనం.. వైసీపీకి ఓటెత్తలేదని స్పష్టమైంది. సభల్లో కనిపించిన సునామీ.. ఈవీఎంల వద్దకు వచ్చేసరికి .. రివర్స్ అయిపోయిందని పరిశీలకులు కూడా అంటున్నారు.

# ఏపీలో ఎన్నికల కోడ్ ఎత్తివేత..

## మరి ప్రభుత్వాన్ని నడిపేది ఎవరు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06:
రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన కారణంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నిలుపుదల చేస్తున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ప్రకటనలో తెలిపారు.2024 సార్వత్రిక ఎన్నికల ఈ ఏడాది మార్చి 16వ తేదీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుండి అమల్లోకి వచ్చిన ఈ ప్రవర్తన నియమావళి జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసిన తదుపరి 48 గంటల వరకు అమల్లో ఉంది. ఇప్పుడు నలభై ఎనిమిది గంటలు పూర్తయినందున కోడ్ ఎత్తివేశారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి రాష్ట్రంలో 25 పీసీలకు మరియు 175 ఏసీలకు నూతనంగా ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియడంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును నిలుపుదల చేయడం జరిగిందని సీఈవో మీనా తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నేటి సాయంత్రం నుండి నిలుపుదల చేసినట్లు జారీ చేసిన ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు పరిపాలన అంతా ఈసీ కనుసన్నల్లోనే జరుగుతుంది. కానీ కోడ్ ఎత్తేశాక పూర్తిగా ప్రభుత్వం అధీనంలోకి వస్తుంది. ప్రస్తుతం ఏపీలో ఆపద్ధర్మ ప్రభుత్వం ఉంది. ఆపద్ధర్మ



సీఎంగా జగన్ కొనసాగుతారు. అయితే ప్రభుత్వంలో ఎవరూ ఆయన మాట వినరు. ఆదేశాలను పాటించరు. ఎందుకంటే టీడీపీ విజయం సాధించింది కాబట్టి .. త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబు ఆదేశాలను పాటిస్తున్నారు. అధికారులంతా ఇప్పటికే చంద్రబాబుకు రిపోర్టు చేస్తున్నారు. టీడీపీ ముఖ్య నేతల ఆదేశాల మేరకు నిర్ణయాలు తీసుకుంటున్నారు.

సీఎస్ ను సెలవుపై వెళ్లిపోవాలని ఆదేశించారు. అలాగే గత ప్రభుత్వంలో కీలకంగా ఉండి అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు.. సెలవులు పెట్టి వేరే దేశాలకు వెళ్లాలనుకంటున్నారు. కానీ ఎవర్నీ రిలీవ్ చేయవద్దని ఆదేశించారు. దీంతో సెలవులు కూడా నిలుపుదల చేశారు. ఇప్పటికే పలు ప్రభుత్వ కార్యాలయాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు . చిన్న సమాచారం కూడా బయటకు పోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నంద్యాల డిలైట్ హోటల్ పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు










ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:
నంద్యాల పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు కొరడా ఝులుపించారు.అజ్ఞాత వ్యక్తి సమాచార మేరకు నంద్యాల పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న డిలైట్ హోటల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా రెండు రోజుల కిందటి మాంసాహారం వడ్డించారన్న ఆరోపణలతో చెకింగ్ నిమిత్తం మాంసాహార శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ పంపించడం జరుగుతుందని ఫుడ్ సేఫ్టీ అధికారి కుర్మా నాయక్ తెలిపారు.తనిఖీల్లో భాగంగా స్థానిక హోటల్ యజమాని ఫిరోజ్ కు మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులకు వాగ్వాదం చోటుచేసుకుంది.ఫుడ్ సేఫ్టీ అధికారులపై హోటల్ యజమాని ఫిరోజ్ నానా హంగామా చేశారు.అధికారులు నంద్యాల్లోని హోటళ్లలో తనిఖీలు నిర్వాసిస్తున్నారన్న సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న పాత్రికేయులపై హోటల్ యజమాని ఫిరోజ్ దుర్భాషలాడారు.ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులకు కూడా సహకరించకుండా గత 60 సంవత్సరాలగా హోటల్ ను నడుపుతున్నానంటూ అధికారులు ఇలా ఎప్పుడూ తనిఖీలు చెయ్యలేదని నానా హంగామా సృష్టించారు. వీడియోలు తీస్తున్న పాత్రికేయులపై మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులపై హోటల్ యజమాని రెచ్చిపోయారు.తనిఖీ అధికారులు హోటల్ నడపడానికి నీకున్న అనుమతి పత్రం ఇవ్వాలని కోరగా యజమాని ఫిరోజ్ నిరాకరించి,మ్యాటర్ ని డైవర్ట్ చెయ్యడానికి ప్రయత్నించారు.చివరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు శాంపిల్స్ తీసుకొని,పంచానామా రాసి దానిపై సంతకం పెట్టమని కోరగా హోటల్ యజమాని నిరాకరించారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని హోటల్ యజమాని ఫిరోజ్ తో పంచనామపై సంతకం చేయించారు.ఇలాంటి తనిఖీలు నంద్యాలలో ఉన్న ప్రతి హోటల్ పై నిర్వహించి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రజలు అనారోగ్యాల పాలు కాకుండా ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# కాంట్రాక్టర్ నిర్లక్ష్యం..!

## -బీటీ రోడ్డు సగం వేశాడు మిగిలినది వదిలేసాడు.

## -తీవ్ర ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జూన్ 06:
నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో వైసీపీ ప్రభుత్వం లో రెండు నెలల క్రితం బీటీ రోడ్డు సగం వేసి వదిలేయడంతో చిన్న వర్షానికి రోడ్డు అంత జలమయం అవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, బీటి రోడ్డు కోసం వాహనాలు ను పక్కనే ఉన్న పొలంలోకి దారి మళ్లించడంతో చిన్న వర్షానికి వాహనాలు ఇరుక్కుపోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఇదంతా జరుగుతుందని వచ్చేది వర్షాకాలం కావడంతో నీరు నిలబడి అంటువ్యాధులు ప్రబలు తాయని తమ గ్రామంలో త్వరగా బీటీ రోడ్డు పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# నారా చంద్రబాబునాయుడు ను సీఎం గా చెయ్యాలనేదే నా లక్ష్యం.

## -టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06: తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ...ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన పీడ జూన్ 4వ తారీకు తో వదిలిపోయిందని, రాష్ట్ర ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీలతో గెలిపించుకొని, రాష్ట్ర భవిష్యత్తుకు నాంది పలికారని, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా మన రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తారని మౌలానా ముస్తాక్ అహ్మద్ అన్నారు.రాష్ట్రంలోని మైనార్టీలు ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో కృషి చేశారని గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని మరిచిందని మైనార్టీలంతా కలిసి ఎన్డీఏ కూటమిని గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్ పలువురు ముస్లిం మైనారిటీ మత పెద్దలు మౌలానా ముస్తక్ అహ్మద్ గారిని కలిసి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

# నంద్యాలగెలుపుతో బాధ్యత పెరిగింది.

## -నంద్యాల ప్రజలకు రుణపడి ఉంటా.

### -ప్రతి హామీని నెరవేరుస్తాం : నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్.

### -ఎన్ఎండి ఫరూక్ ని కలిసి అభినందనలు తెలిపిన సోమిశెట్టి వెంకటేశ్వర్లు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:
అధికార వైకాపాను చెల్లాచెదురు చేసిన చారిత్రక విజయం కూటమి బాధ్యతను మరింత పెంచిందని మాజీమంత్రి , నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు నంద్యాల ఎమ్మెల్యే గా గెలుపొందిన ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల టిడిపి కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాలతో శాలువాలతో సత్కరించుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. సోమిశెట్టి వెంకటేశ్వర్లు గారితో నాకు 40 ఏళ్ల రాజకీయ పరిచయం ఉందని ఎన్నోసార్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమితులయ్యారని వారు అధ్యక్షులుగా ఉన్నప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈరోజు వారు నాకు అభినందనలు తెలియజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు భవిష్యత్తులో ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన నేనుంటానని హామీ ఇస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని తెలియజేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఒక్కసారి అధికారం ఇచ్చాక ఏం చేసినా సహిస్తారు, భరిస్తారు అనే తరహాలో వ్యవహరించడంతోనే వైకాపాను కిలోమీటర్ల లోతున భూమిలో పాతిపెట్టేశారని చురకలు వేశారాయన. ఈ నేపథ్యంలోనే నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం సునామీ లాంటి తీర్పునిచ్చిన ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ మొదటి రోజు నుంచే వారికి సేవకులమే అనే బాధ్యతతో ఉంటామని తెలిపారు. అహంకారానికి మూల్యంగానే వైకాపాను ప్రజలు 151 నుంచి 11కి పడేశారని అది అంతా గుర్తుంచుకుని ముందుకెళ్దామని లోకేష్ సూచించారని. చరిత్ర ఎరగని విజయంతో ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని , రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతను పూర్తి చేద్దామన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాల్సిన బాధ్యత కూడా తమపైన ఉందని, ఆ దిశగా అందరం కలసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు . అనంతరం కూటమి ఘనవిజయాన్ని పురస్కరించుకుని సోమిశెట్టి వెంకటేశ్వర్లు నంద్యాల ఎమ్మెల్యే ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయం నందు కలవడం జరిగింది.

# ఏపీలో మంత్రి పదవులు వరించేది వీరికేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి జూన్ 06:
ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలో టీడీపీ కూటమి అపూర్వ విజయం సాధించింది. మరో నాలుగైదు రోజుల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడనుంది. ఈ నెల 12వ తేదీన నవ్యాంధ్రప్రదేశ్ కు రెండో సారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.అయితే కొత్త ప్రభుత్వంలో ఎవరెవరికి మంత్రి పదవులు దక్కుతాయనే దానిపై ఇటు ప్రజలు, అటు పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జనసేన నుండి 21 మంది, బీజేపీ నుండి 8 మంది గెలుపొందడంతో ఎంత మందికి కేబినెట్ లో చోటు ఇస్తారనే దానిపై రెండు మూడు రోజుల్లో చర్చలు జరిపి ఫైనల్ చేసే అవకాశం ఉందని అంటున్నారు.ఈసారి ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గాల నుండి అత్యధిక సంఖ్యలో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో మంత్రి వర్గ కూర్పునకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పెద్ద కసరత్తే చేయాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. టీడీపీ కూటమిలో మొత్తం 164 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మంత్రివర్గంలోకి 25 నుండి 26 మంది వరకూ తీసుకునే అవకాశం ఉంది. సీనియర్ లు చాలా మంది ఎమ్మెల్యేలుగా విజయం సాధించినప్పటికీ సామాజిక సమీకరణల నేపథ్యంలో మొదటి దఫా కేబినెట్ లో కొందరు సీనియర్ లకు చోటు దక్కే అవకాశం లేదని భావిస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రిగా పని చేసిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ సారి మంత్రివర్గంలో ఉండటం లేదని సమాచారం. తన సేవలు ఎక్కువగా పార్టీకి, క్యాడర్ కు ఎక్కువగా అందించాలన్న భావనతో మంత్రి పదవికి దూరంగా ఉండాలని భావిస్తున్నారుట. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాల వారిగా ఎవరెవరికి మంత్రి పదవులు లభించే అవకాశం ఉందో ఒక సారి పరిశీలన చేస్తే..ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి అనగాని సత్యప్రసాద్, నక్కా ఆనందబాబు, నాదెండ్ల మనోహర్ (జనసేన), నెల్లూరు జిల్లా నుండి నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తూర్పు గోదావరి నుండి జనసేన అదినేత పవన్ కళ్యాణ్ (డిప్యూటి సీఎం), బుచ్చయ్య చౌదరి, కడప జిల్లా నుండి భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి, ఆర్ మాధవి రెడ్డి, శ్రీకాకుళం జిల్లా నుండి కింజరపు అచ్చెన్నాయుడు (రామ్మోహన్ నాయుడుకి కేంద్రంలో లభించకపోతే), కూన రవికుమార్, విజయనగరం జిల్లా నుండి కళా వెంకట్రావు, గుమ్మడి సంధ్యారాణి, పశ్చిమ గోదావరి జిల్లా నుండి నిమ్మల రామానాయుడు, రఘురామకృష్ణంరాజులకు అవకాశం దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది.అలానే కృష్ణాజిల్లా నుండి కొల్లు రవీంద్ర, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ప్రకాశం జిల్లా నుండి బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, చిత్తూరు జిల్లా నుండి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, థామస్, కర్నూలు జిల్లా నుండి బీసీ జనార్ధన్ రెడ్డి, ఫరూక్, అనంతపురం జిల్లా నుండి పయ్యావుల కేశవ్, సత్యకుమార్ (బీజేపీ), విశాఖ జిల్లా నుండి వంగలపూడి అనిత, కొణతాల రామకృష్ణ (జనసేన) పేర్లు వినబడుతున్నాయి. వాస్తవానికి ప్రతి జిల్లా నుండి అయిదారుగురు సీనియర్ నేతలు మంత్రి పదవుల రేసులో ఉన్నారు. కొందరు సీనియర్ లు మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నారు. వారి అనుచరులు తమ నాయకుడు, నాయకురాలికి మంత్రివర్గంలో చోటు లభిస్తుందని ఆశాభావంతో ఉన్నారు. అయితే ఎవరెవరికి చోటు లభిస్తుంది అని తెలియాలంటే ప్రమాణ స్వీకారం రోజు వరకూ ఆగాల్సిందే.

# నంద్యాల విజేత ఎన్ఎండి ఫరూక్ కు వేదాశీర్వచనాలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 06:రాష్ట్ర భవిష్యత్ రీత్యా చావోరేవో లాంటి కీలకమైన పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో ఏకపక్ష విజయం అందుకున్న నంద్యాల కూటమి అభ్యర్థిగా విజయం సాధించిన ఎన్ఎండి ఫరూక్ కు వేదశీర్వచనాలు అందించారు పండితులు. కనీవినీ ఎరుగని ఆధిక్యంతో గెలుపొందిన ఫరూక్ మరింత ఉన్నత స్థానాలు అందుకోవాలని, కొత్తగా కొలువుదీరబోతున్న కూటమి ప్రభుత్వంలో మంచి అవకాశాలు లభించాలని దీవించారు. ఈమేరకు నంద్యాల టిడిపి కార్యాలయం (ఖలీల్ టాకీస్) నందు వేదపండితులు ప్రథమనంది ప్రధాన అర్చకులు ప్రవీణ్ మరియు వారి బృందం ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం ఫరూక్ ను సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఆయన నేతృత్వంలో నంద్యాల నియోజవర్గం ప్రజలు అందరికీ మేలు జరగాలని, అభివృద్ధి కార్యక్రమాలన్నీ పూర్తి కావాలని ఈ సందర్భంగా వారంతా ఆకాంక్షించారు.

# చీరకట్టుతో వయ్యారాలు వడ్డిస్తున్న శ్రీలీల....



చేయడానికి సినిమాల్లేవు.. కొత్తగా ఇప్పుడు ఆఫర్స్ వచ్చేలా కూడా కనిపించడం లేదు.. అందుకే మన చేతుల్లో ఏం లేదు కాబట్టి ఛిల్ అవ్వడమే బెటర్ అని ఫిక్సైపోయారు శ్రీలీల. దశ తిరిగేవరకు.. దేశాలు తిరిగేద్దాం అని రూట్ మ్యాప్ రెడీ చేసుకున్నారు ఈ బ్యూటీ. మధ్య మధ్యలో మంచి మంచి ఫోటోషూట్స్‌తో కాలం గడిపేస్తున్నారు. తాజాగా మరో ఫోటోషూట్‌తో పిచ్చెక్కించారు ఈ భామ. ఇండస్ట్రీలో టైమ్ ఎప్పుడు ఎలా టర్న్ అవుతుందో చెప్పడం కష్టమే. దానికి శ్రీలీలనే బెస్ట్ ఎగ్జాంపుల్. గతేడాది అంతా ఈ భామదే. 2023లో కనీసం ఒక్క టూర్ వెళ్లడానికి కూడా ఈమెకు తీరిక లేదు. స్కంద, ఆదికేశవ, భగవంత్ కేసరి, ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్, గుంటూరు కారం.. ఇలా వరసగా వచ్చేసాయి. కానీ గుంటూరు కారం తర్వాత ఫ్రీ అయిపోయారు శ్రీలీల. ఉస్తాద్ భగత్ సింగ్ ఒక్కటే ప్రస్తుతం తెలుగులో శ్రీలీల చేస్తున్న సినిమా. ఇది మొదలవ్వడానికి ఇంకా టైమ్ ఉంది. ప్రస్తుతం కోలీవుడ్‌పై ఫోకస్ చేస్తున్నారు శ్రీలీల. ఈ మధ్యే అజిత్ సినిమాలో ఖరారైనట్లు తెలుస్తుంది. ఇక విజయ్ సినిమాలోనూ నటిస్తుందంటున్నారు కానీ క్లారిటీ లేదు. ఈ ఖాళీ టైమ్‌లో చదువుతో పాటు ఫోటోషూట్స్‌పై ఫోకస్ చేసారు ఈ బ్యూటీ. రెండేళ్లుగా బ్రేక్ లేకుండా పని చేస్తున్న శ్రీలీల.. ఇప్పుడు ఫ్రీ టైమ్ ఎంజాయ్ చేస్తున్నారు. తాజాగా ఈమె చీరలో చేసిన ఫోటోషూట్ బాగా వైరల్ అవుతుంది. చందమామలా మెరిసిపోతూ మతులు చెడగొడుతున్నారు శ్రీలీల. ఈ మధ్యే రవితేజ 75వ సినిమాలో శ్రీలీలకు ఆఫర్ వచ్చినట్లు ప్రచారం జరుగుతుంది. మొత్తానికి ధమాకాతో బ్రేక్ ఇచ్చిన మాస్ రాజయే.. మరోసారి శ్రీలీలకు బ్రేక్ ఇచ్చేలా కనిపిస్తున్నారు.




# నేడు విడుదలవుతున్న మనమే

టాలీవుడ్ యువ కథానాయకుడు శర్వానంద్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. కెరీర్ ప్రారంభం నుంచే 'గమ్యం', 'యువసేన', 'అమ్మ చెప్పింది', 'వెన్నెల' సినిమాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ సంపాదించుకున్నాడు. అయితే ఈ నటుడికి ఇప్పటికి తెలుగులో బిరుదు లేదన్న విషయం తెలిసిందే. తాజాగా తన కొత్త సినిమా ఈవెంట్‌లో తన బిరుదును ప్రకటించారు మేకర్స్. శర్వానంద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మనమే' . ఈ సినిమాకు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహిస్తుండగా.. కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం జూన్ 7న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్ షురూ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే చిత్ర బృందం హైదరాబాద్‌లో బుధవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ వేడుకకు టాలీవుడ్ దర్శకులు మారుతి, శివ నిర్వాణ, సాయి రాజేశ్‌లతో పాటు తదితరులు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై చిత్రం

# విజయ్ దేవరకొండ తో రొమాన్స్ చేయబోతున్న సాయిపల్లవి

విజయ్ దేవరకొండతో సాయిపల్లవి స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. సాయిపల్లవి సినిమాల విషయంలో వేగం పెంచింది. ప్రస్తుతం ఆమె తెలుగులో 'తండేల్' చేస్తూనే హిందీలో రెండు భారీ ప్రాజెక్ట్‌లు చేస్తోంది. అలాగే తమిళంలో 'అమరన్'లో నటిస్తోంది. అయితే ఇప్పుడామె కొత్తగా మరో కథ విన్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ హీరోగా రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. దీన్ని దిల్‌రాజు నిర్మిస్తున్నారు. అందమైన ప్రేమకథతో రూరల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబు కానున్న ఈ చిత్రం కోసం నాయికగా సాయిపల్లవిని ఖరారు చేసేందుకు చిత్ర బృందం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆమెతో కథా చర్చలు పూర్తయ్యాయని.. సినిమా విషయంలో ఆమె సానుకూలంగా ఉందని సమాచారం. దీన్ని వచ్చే ఏడాది సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు



## రకుల్ ప్రీత్ సింగ్ బ్యాక్ టు కెమెరా

# క్రేజీ సీక్వెల్ షూట్ షురూ



తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో సూపర్ హిట్ అందుకుంది రకుల్ ప్రీత్ సింగ్.జూనియర్ ఎన్టీఆర్, రాంచరణ్, మహేశ్ బాబు, రవితేజ, నాగార్జున లాంటి టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించి వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. రకుల్ ఈ ఏడాది ఫిబ్రవరిలో యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ జాకీభగ్నానీ (బాయ్ ఫ్రెండ్)తో వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిందని తెలిసిందే. కాగా పెండ్లి తర్వాత ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో మళ్లీ బిజీ అయిపోయినట్టు తాజా అప్‌డేట్ చెప్పకనే చెబుతోంది దే దే ప్యార్ దే రకుల్ ప్రీత్ సింగ్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిందని తెలిసిందే. ఈ మూవీలో అజయ్ దేవ్‌గన్ ప్రియురాలిగా కనిపించింది రకుల్. అకివ్ అలీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం మంచి వసూళ్లు రాబట్టింది. కాగా ఈ మూవీకి సీక్వెల్ 2 ఇప్పటికే లాక్ చేశారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా సీక్వెల్ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. నేడు ముంబైలో షూటింగ్ షురూ అవగా.. రకుల్ ప్రీత్ సింగ్ షూట్‌లో జాయిన్ అయింది టీ సిరీస్ నిర్మిస్తున్న ఈ మూవీలో అజయ్‌దేవ్‌గన్‌తోపాటు అనిల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సీక్వెల్‌లో రకుల్ ప్రీత్ సింగ్ ఈ ఇద్దరు స్టార్ హీరోలతో రొమాన్స్ చేయబోతుందట. ఫస్ట్ పార్టులో 50స్‌లో ఉన్న వ్యక్తి 20స్‌లో ఉన్న అమ్మాయితో ప్రేమలో పడితే ఎలా ఉంటుందని చూపించగా.. సీక్వెల్‌లో డైరెక్టర్ ఎలాంటి స్టోరీ చూపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది




# డబుల్ ఇస్మార్ట్ పూర్తిలో రామ్

టాలీవుడ్ నటుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ప్రస్తుతం ఒక మంచి కంబ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. అప్పుడెప్పుడో ఇస్మార్ట్ శంకర్‌తో హిట్ కొట్టిన రామ్‌కి మళ్లీ సరైన హిట్ పడలేదు. ఈ మధ్య బోయపాటి డైరెక్షన్‌లో వచ్చిన స్కంద కూడా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఎ÷-లాప్‌గా నిలిచింది. ఈ సినిమా అనంతరం స్టార్ దర్శకుడు పూరీ జగన్నాథ్‌తో రామ్ డబుల్ ఇస్మార్ట్ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ సినిమా షూటింగ్‌లో ఉండగానే వరుస ప్రాజెక్ట్‌లను లైన్‌లో పెడుతున్నాడు రామ్. ఇప్పటికే హరిశ్ హరీష్ శంకర్‌తో ఒక సినిమా చేయబోతున్న రామ్ మరోవైపు నెట్‌ఫ్లిక్స్‌తో కలిసి డిజిటల్ ఎంట్రీకి రెడీ అవుతున్నాడు. ఇక ఇవి కాకుండా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను రామ్ లైన్‌లో పెట్టబోతున్నట్లు తెలుస్తుంది. టాలీవుడ్ దర్శకుడు త్రివిక్రమ్‌తో రామ్ సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. హరీష్ శంకర్ ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ షూటింగ్‌లో బిజీగా ఉండడంతో ఈ గ్యాప్‌ను రామ్ త్రివిక్రమ్‌తో ప్లాన్ చేయనున్నట్లు తెలుస్తుంది. రామ్ సోంత నిర్మాణ సంస్థ స్రవంతి బ్యానర్ లోనే ఈ ప్రాజెక్టు ఉంటుందని సమాచారం. త్వరలోనే ఈ విషయానికి సంబంధించిన క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.